

మాట్లాడుతున్న ఈటల రాజేందర్, పక్కన మాధవరం కాంతారావు, రాజేశ్వరరావు

మల్కాజిగిరిపై కాషాయం జెండా ఎగురవేస్తాం

కూకట్‌పల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లిలోని బీజేపీ కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే కూకట్‌పల్లి ప్రాంతం బీజేపీకి పుట్టినిల్లుగా గుర్తింపు తెచ్చుకొందన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రధాని రోడ్‌షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో 12కుపైగా ఎంపీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలవబోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ పూజితాజగదీశ్వర్‌గౌడ్

విజయంలో మహిళల ముందడుగు

ఖైల్‌కాలనీ, మార్చి16 (ఆంధ్రజ్యోతి): నేటి మహిళలు విజయాలకు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఎంఏజీ కాలనీలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలో పాల్గొని మాట్లాడారు. నేటి మహిళలు అక్షరాస్యత సాధించి ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు బాలయ్య, నాయకులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, బాక్సర్ గిరి, సావిత్రి, విజయకుమారి, లత పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు, బండారి లే-అవుట్ సంక్షేమ సంఘం సభ్యులు

బండారి లేఔట్‌లో ఉచిత వైద్య శిబిరం

నిజాంపేట్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ బండారి లేఔట్‌లో రోడ్డు నెంబర్ 3-బీ కమ్యూనిటీహాల్‌లో మానవ్ సేవా సర్వీస్, మంకిడ్ ఎన్‌జీఓ సంస్థ సహకారంతో బండారి లేఔట్ సంక్షేమ సభ్యులతో కలిసి హైటెక్‌సిటీ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 3 వందల మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వాసన్ ఐకేర్ ఆస్పత్రి సిబ్బంది పిల్లలకు, పెద్దలకు కంటి పరీక్షలు, ప్రేమ్‌రీహబ్ ఆస్పత్రి వారు చెవి పరీక్షలు నిర్వహించారు.


జగద్గిరిగుట్ట బస్టాప్‌లో రాస్తారోకో చేస్తున్న నాయకులు

హెచ్‌ఎంటీ స్థలంలో బస్‌డిపో ఏర్పాటు చేయాలి

జీడిమెట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలకు అనుగుణంగా హెచ్‌ఎంటీ స్థలంలో బస్‌డిపో ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏ సురత్నం డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో శనివారం జగద్గిరిగుట్ట చాకలి ఐలమ్మ చౌరస్తా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, జగద్గిరిగుట్ట చివరి బస్టాప్‌లో రాస్తారోకో చేశారు. పదేళ్లుగా జగద్గిరిగుట్ట ప్రజలకు బస్‌డిపోను ఏర్పాటు చేస్తారని ఎదురు చూస్తున్నారన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో ట్రాఫిక్ జాం సమస్య అధికంగా ఉందని, దుకాణాల నిర్వాహకులు రోడ్డు కబ్జాచేసి వ్యాపారాలు సాగిస్తున్నారని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు, హరినాద్‌రావు, శ్రీనివాస్, ఇమాం, ఆశప్ప, పాపిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

'నరేంద్రమోదీని మరోసారి ప్రధానిని చేయాలి'


కొండా విశ్వేశ్వరరెడ్డి

గచ్చిబౌలి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓట్లు వేసి మరోసారి నరేంద్రమోదీని ప్రధానిని చేయాలని చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కొండాపూర్ మైహోం భూజలో స్థానికులతో ఆత్మీయ సమావేశం శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గడిచిన పదేళ్లలో దేశం ఎంతో ముందుకెళ్లిందని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు, అవినీతికి తావులేకుండా ప్రజలంతా సుఖశాంతులతో ఉన్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీకి ఓట్లు వేసి అత్యధిక మోజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు నర్సింహరాజు, పవన్, అరవింద్, సంతోష్, ప్రసాద్ పాల్గొన్నారు.


ఎంఈఓ ఆంజనేయులు దంపతులను సన్మానిస్తున్న ట్రస్మా సభ్యులు


ట్రస్మా నూతన కమిటీ నియామకం

ఫతేనగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నూతన కార్యవర్గం ఎన్నికైంది. అసోసియేషన్ అధ్యక్షుడిగా జే.కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి కే.రవిబాబు, కోశాధికారిగా ఎం.సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ఓ హోటల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 27న పదవీ విరమణ పొందుతున్న బాలానగర్, కూకట్‌పల్లి మండలాల విద్యాధికారి అంజనేయులు దంపతులను ఆహ్వానించి వారిని పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం నూతన సభ్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు పంచశీల శ్రీనివాస్, రామకృష్ణ, సయ్యద్‌జమీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్కహాల్ అనర్థాలపై అవగాహన

రాయదుర్గం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఆల్కహాల్ నుంచి బయటపడాలంటే వ్యక్తిగతంగా ధృడసంకల్పం తీసుకోవాలని ఆల్కహాలిక్స్ హనానిమస్ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆల్కహాలిక్ అనానిమస్ స్వచ్ఛంద సంస్థ ఏడు సంవత్సరాలుగా మద్యానికి బానిసైన వారిని ఆల్కహాల్ బారి నుంచి బయటపడేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అందులో భాగంగా ఆల్కహాలిక్ అనానిమస్ సంస్థ స్థాపించి 7 వసంతాలు పూర్తిచేసుకోవడంతో నానక్‌రాంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఆల్కహాల్ ప్రజా చైతన్య సదస్సు నిర్వహించారు. సూచనలు, సలహాల కోసం నిర్వాహకుడు కార్తీక్ 84639 99979 నంబర్‌లో సంప్రదించొచ్చని తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న పాత నేరస్తుడి అరెస్ట్


సాయికుమార్

జీడిమెట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు బానిసైన ఓ పాతనేరస్తుడు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నుంచి 5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో నివాసముంటున్న బానోత్‌సాయికుమార్(24) పాత నేరస్తుడు. డబ్బు కోసం ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ పలుమార్లు పట్టుబడ్డాడు. డబ్బు కోసం వైజాగ్‌లోని సీలేరు నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నాడు. ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకునారురు. సాయికుమార్‌ను జీడిమెట్ల పోలీసులకు అప్పగించడంతో రిమాండ్‌కు తరలించారు.

ప్రత్యేకతను గుర్తించి ప్రోత్సహించాలి

- నటి మంచులక్ష్మి
- ఆకట్టుకున్న ఆటిజం ఆరా


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంచులక్ష్మి, ఆర్‌పీ పట్నాయక్

రాయదుర్గం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలోని ఆ ప్రత్యేకతలను గుర్తించి ప్రోత్సహించాలని నటి మంచులక్ష్మి తెలిపారు. బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్‌లో రిసోనేటింగ్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలో ఆటిజం ఆరా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆటిజంపైన అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన రెండురోజుల జాతీయ ఆటిజం ఒడిసిలో కార్యక్రమానికి నటి మంచులక్ష్మి, సంగీత డైరెక్టర్ ఆర్‌పీ పట్నాయక్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచులక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి మనిషిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, అది గుర్తించి ప్రోత్సహించాలన్నారు. కానీ, వారిలో ఉన్న లోపాలను పదేపదే ప్రస్తావించొద్దని ఈ సందర్భంగా అన్నారు. ప్రతీ వ్యక్తికి ఏదో ఒక అంశంలో అభిరుచి, ఆసక్తి ఉంటుందన్నారు. తనకు పచ్చిపులుసు అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. ఆటిజం, స్పెక్ట్రం డిజార్డర్ (ఏఎస్‌డి) ఉన్న వ్యక్తుల కోసం సేవలు అందించడానికి కృషి చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ మర్హమ్- రెసొనేటింగ్ రెసిలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌తో పాటు ఆటిజం సమస్య ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మరహం సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ నబత్‌లకాని మాట్లాడుతూ.. ఆటిజం స్పెక్టర్ రుగ్మతపై అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మానియా క్లాసిక్ మ్యూజియం, జానపద ప్రదర్శనతో పాటు వివిధ నృత్యరూపకాలు అలరించాయి.


మహిళా దినోత్సవంలో బండి రమేష్

సాయిఅలేఖ్య సేవలు అభినందనీయం

బాలానగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిఅలేఖ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ స్త్రీశక్తి పురస్కారం ప్రదానోత్సవంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. నిర్వాహకులు, మాజీ ఎంపీ వేణుగోపాల్‌చారి, సుప్రీంకోర్టు న్యాయవాది నేరేళ్ల మల్యాద్రితో కలిసి శోభారాజ్‌కు లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు. యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్న సాయిఅలేఖ్య సంస్థ వ్యవస్థాపక నిర్వాహకురాలు అలేఖ్య శ్రమ వృథా కాదన్నారు.

అలరించిన మహతి కూచిపూడి నాట్యం

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): లయబద్ధమైన నాట్యాంశాలకు వైవిధ్యభరితంగా నర్తించిన యువ నర్తకి మహతి ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచింది. శనివారం రవీంద్రభారతిలో అక్షద డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువు నిహంతిరెడ్డి శిష్యురాలైన మహితిసూరి కూచిపూడి నాట్య రంగప్రవేశం చేసింది. ప్రదర్శనకు నటువాంగం గురువు నిహంతిరెడ్డి చేయగా గానం స్వేతా ప్రసాద్, మృదంగం వి.శ్రీధరాచారి, ఫ్లూట్ ఉమావెంకటేశ్వర్లు, వయోలిన్ సాయికుమార్, తబల డా.ఆర్.శ్రీకాంత్ వాద్య సహకారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ ఎం.గిరిజా శంకర్, విశిష్ట అతిథులుగా అరుణ బిక్షు, డా.రమేష్ రెడ్డి, వి.అన్నారావు, తదితరులు హాజరై నర్తకి మహతిని సత్కరించి అభినందించారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రమారాజేశ్వరి

చందానగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని సమస్యలను అధిగమించిననాడే మహిళ సాధికారిత సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిప్యూటీ ఉమెన్స్‌వింగ్ రమారాజేశ్వరి అన్నారు. చందానగర్ గంగారం మహిళా దక్షిత సమిత ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్‌లో శ్రీరాంచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరునెలల నుంచి ఆహ్వానం పేరుతో కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న సెల్ఫ్‌డిఫెన్స్ (ఆత్మరక్షణ) కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి మహిళా దక్షిత సమితి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. మహిళలు దేనిలో తక్కువ కాదని అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న క్రమంలో ఆత్మరక్షణ కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మహిళ లో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు శ్రీరామచారిటబుల్ ట్రస్టు, మహిళా దక్షిత సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలు బేష్‌గా ఉన్నాయన్నారు. ఇక్కడ నేర్చుకున్న వారు ఒకొక్కరు 20 మందికి శిక్షణ ఇస్తే మహిళలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సిమెంట్ కంపెనీ డైరెక్టర్ ఉమా గర్గ్ అన్నారు. మహిళ సాధికారిత కోసం తాము ఎంతో కృషి చేస్తున్నామని సరోజ్ బజాజ్ అన్నారు. కార్యక్రమంలో ఎంవీఎస్ ట్రస్టు సభ్యులు సౌరబ్, ప్రిన్సిపాల్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


స్వర్ణ పతకంతో శ్యామ్

ఆసియా పవర్ లిఫ్టింగ్‌లో శ్యామ్‌కు స్వర్ణం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆసియా ఓపెన్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో మల్కాజ్‌గిరి లిఫ్టర్ వి.శ్యామ్ కుమార్ చాంపియన్‌గా నిలిచాడు. కిర్గిస్థాన్‌లో జరిగిన ఈ పోటీల్లో శ్యామ్ 83 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు. స్క్వాట్‌లో 180కి, బెంచ్‌ప్రెస్‌లో 120కి., డెడ్ లిఫ్ట్‌లో 200కి, మొత్తంగా 500 కిలోల బరువెత్తి ప్రథమ స్థానంలో నిలిచాడు. డబ్ల్యూపీసీ తెలంగాణ పవర్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు ఐ.రేఖ, శ్యామ్‌ను అభినందించారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఉమాశాస్త్రి, ఉపాధ్యాయులు

అపరిచిత గద్య కరదీపిక పుస్తకావిష్కరణ

ఖైల్‌కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అపరిచిత గద్య కరదీపిక పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని భారతీయ విద్యా భవన్స్ ప్రిన్సిపల్ ఉమాశాస్త్రి పేర్కొన్నారు. పాఠశాల తెలుగు విభాగాధిపతి, సాహితీవేత్త సముద్రాల వేణువర్ధన్ రచించిన 'అపరిచిత గద్య కరదీపిక' పుస్తకాన్ని ఉపాధ్యాయులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీబీఎస్‌ఈ, స్టేట్ సిలబస్ బోధించే ఉపాధ్యాయులకు ఈ పుస్తకం ప్రయోజనం ఇస్తుందన్నారు. పుస్తక రచనపై దీర్ఘకాలంగా అధ్యయనం చేసి, రూపొందించిన ఈ పుస్తకంలో అద్భుతమైన నైతిక, విజ్ఞాన అంశాలతో పాటు ఎందరో మహనీయులు జీవిత విశేషాలు ఉడడంపై సంతోషం వ్యక్తం చేశారు. 8వ తరగతి నుంచి పోటీపరీక్షల వరకు ప్రశ్నపత్రాల్లో ఇవ్వదగిన అపరిచిత గద్యాలు ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. పుస్తక రచయిన సముద్రాల వేణువర్ధన్ మాట్లాడుతూ కేవలం తెలుగు బోధించే ఉపాధ్యాయులకే కాకుండా ఇతర సబ్జెక్ట్‌ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పుస్తకం ద్వారా అనేక కొత్త విషయాలు తెలుసుకుంటారని పేర్కొన్నారు.


విద్యార్థుల ప్రదర్శన

ట్రిపుల్‌ఐటీలో ఆర్ అండ్ డీ షోకేష్

రాయదుర్గం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలో వార్షిక ఆర్ అండ్‌డీ షోకేష్ రెండు రోజుల ప్రదర్శనను శనివారం ప్రారంభించారు. 28 పరిశోధన కేంద్రాల నుంచి 300కి పైగా పోస్టర్లు డెమోలు, నమూనాలు ప్రదర్శించారు. ఐఐటీ హైదరాబాద్ 28 పరిశోధన కేంద్రాల నుంచి 300పైగా సెర్ఫ్ పోస్టర్లు, డెమోలు, మోడల్‌లు, ఏఐ రీ థింకింగ్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజే నారాయణన్ మాట్లాడుతూ.. సోకేఎకు వచ్చి స్పందన ప్రోత్సాహకరంగా ఉందన్నారు. పరిశోధనలు ప్రజలతో పంచుకోవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉందన్నారు. పరిశోధన- కేంద్రీకృత సంస్థగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ అధ్యాపకులు, విద్యార్థులు సమాజానికి మేలు చేసే అనువర్తిత పరిశోధనలు ప్రోత్సహించే తమ ప్రయత్నానికి అనుగుణంగా వారి పనిని ప్రజలతో పంచుకుంటారన్నారు. విద్యార్థులు ప్రదర్శనించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సంగీత విద్యాంసుడు కౌస్తువ్ కాంతి గంగూలిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


సందడి చేస్తున్న పూర్వ విద్యార్థులు

విల్లా మేరీలో మిషన్ మింగిల్!

- ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, మార్చి 16(ఆంధ్రజ్యోతి): సోమాజిగూడలోని విల్లామేరీ క్యాంపస్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'ప్రాటర్నైజ్' మిషన్ మింగిల్ నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలతో విల్లామేరీ విద్యార్థినులు సందడి చేశారు. విల్లామేరీ అల్యుమ్ని అసోసియేషన్ (మిలన్) నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలను కళాశాల ఫౌండర్ డాక్టర్ ఫిలోమెనా ప్రారంభించారు. ఆ నాటి కాలేజీ రోజులను గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం నృత్యాలతో సందడి చేశారు.

ఉరేసుకుని హాస్టల్ నిర్వాహకుడు మృతి

రాయదుర్గం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో హాస్టల్ నిర్వాహకులు తన హాస్టల్ గదిలో శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఎర్రంశెట్టి పాలెం పి.గన్నవరం మండలం, అంబేడ్కర్‌కోనసీమ జిల్లాకు చెందిన ఎం.దుర్గాప్రసాద్(29) గచ్చిబౌలిలో 11 నెలలుగా సిరిదుర్గామెన్స్ హాస్టల్‌ను నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా ఇంటి యజమానితో అద్దె విషయంలో గొడవలు జరుగుతున్నాయని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈక్రమంలో దుర్గాప్రసాద్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడంపై అతని బావ శ్రీనివాస్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదైంది.

- సంక్షిప్త వార్తలు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

గాజులరామారం, మార్చి 16(ఆంధ్రజ్యోతి): రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం సెక్రటరీ సంపత్ మాదవరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చెయడం వల్ల పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బాలానగర్: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, రెడ్డి కులస్థులు కూకట్‌పల్లి వైజంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్‌రెడ్డి, బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాపూర్‌నగర్: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి భ్రమ రాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు శనివారం షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. 18న జరగనున్న స్వామి వారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు. దూలపల్లి బీజేపీ నాయకులు రమేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

రాయదుర్గం: గచ్చిబౌలి ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టెన్త్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్‌కిట్లు అందజేశారు. విద్యార్థులు కంగారు పడకుండా సమయానికే పరీక్ష కేంద్రాలకు చేరుకుని ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రైమరీ హెడ్‌మాస్టర్ శ్యామల పాల్గొన్నారు.

నిమ్స్‌లో జాతీయ స్థాయి కార్డియో బూట్ క్యాంప్

సనత్‌నగర్: దేశవ్యాప్తంగా కార్డియో విభాగంలో ఎంఎస్, ఎంసీహెచ్ గ్రాడ్యుయేట్లకు నూతన అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు నిమ్స్ ఆస్పత్రిలో జాతీయ స్థాయి బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. నిమ్స్ సీటీవీఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ క్యాంప్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో నూతన పోకడలను ఎప్పటికప్పుడు గమనించి అప్‌డేట్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ లిజా రాజశేఖర్, సీటీవీఎస్ హెచ్‌ఓడీ డాక్టర్ అమరేష్‌రావు విద్యార్థులు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక (పార్లమెంట్) ఎన్నికల్లో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా పూర్తి చేసేందుకు ఎన్నికల యంత్రాంగమంతా సమన్వయంతో ముందుకు సాగాలని కుత్బుల్లాపూర్ ఏఆర్వో పులి సైదులు సూచించారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలై ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో నియోజకవర్గ ఎన్నికల యంత్రాంగం, సిబ్బందితో ఏఆర్వో సమీక్షా సమావేశాన్ని కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనవ్వకుండా ఎన్నికల యంత్రాంగం స్వతంత్రంగా, నిక్కచ్చిగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటుతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

- ఎన్నికల నిఘా బృందాలు

ఎన్నికల నియమావళిని అమలు చేసేందుకు నియోజకవర్గంలో 6 ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్) బృందాలు, 6 ఎఫ్ఎస్‌టీ (ఫ్లయింగ్ స్క్వాడ్), 4 ఎస్ఎస్‌టీ (స్టాటిక్ సర్వేలెన్స్), 8 వీఎస్‌టీ (వీడియో సర్వేలెన్స్), ఒక వీవీటీ (వీడియో వ్యూవింగ్), ఒక అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్, ఒక అకౌంటింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోపు ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో, 48 గంటలలోపు ప్రభుత్వ ఆస్తుల్లో, 72 గంటలలోపు ప్రతీ చోట రాజకీయ ప్రచార తెరలు, సామగ్రిని తొలగించాలని తెలిపారు.

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 7 లక్షలా 15 వేలా 540 మంది కాగా పురుష ఓటర్లు 3 లక్షలా 73 వేలా 676 మంది, మహిళా ఓటర్లు 3 లక్షలా 41 వేలా 704 మంది, ఇతరులు 160 మంది ఉన్నారు.

అమ్మ జీవితమే ఆదర్శం



శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరి జీవితంలో వారి అమ్మ జీవితమే ఆదర్శంగా నిలుస్తుందని జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. శనివారం ఆబిడ్స్‌లోని పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్‌లో సిద్ధేంద్ర ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో మాతృదేవోభవ శీర్షికన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ మాతృదేవోభవ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అమ్మను ప్రేమించినంతగా ఈ లోకంలో ఎవరిని ప్రేమించలేమని అన్నారు. ప్రతి బిడ్డకు వాళ్ల అమ్మే తొలి హీరో అవుతుందని అన్నారు. అమ్మనాన్నలను బాగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణకు చట్టం తీసుకురావాల్సిన రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత్రి దేవసేన, డా.వేణుగోపాల్, లామ్ జయ్‌బాబు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది.

IN THE COURT OF THE 14th ADDL. FAMILY COURT JUDGE AT VIJAYAWADA
F.C.O.P.No.1107/2022

Between:
Doddi Sivasekhar .... Petitioner
AND
Doddi Vijaya Pushpa .... Respondent

To,
Doddi Vijaya Pushpa, W/o. Sivasekhar, D/o. Lingamaneni Venkata Krishna Prasad, R/o. Flat No.11, Sriram Nivas, Subodhaya Colony, Kukatpally, Hyderabad.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది.26-03-2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరై మీకు ఏమైన అక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 26-03-2024

వి. గురున్నాథం, అడ్వకేట్
వీరయ్య వీధి, విజయవాడ.
సెల్: 9666633666


బాలానగర్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

(ఆంధ్రజ్యోతి- జోన్‌బృందం)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా మియాపూర్ క్రాస్‌రోడ్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి, రోజాదేవి, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, మాధవరం రంగారావు, బాలింగ్ గౌతమ్‌గౌడ్ పాల్గొన్నారు.

- **బాలానగర్:** కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బాలానగర్, ఓల్డు బోయినపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు.
- ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి పార్టీ కార్యాలయం నుంచి ఓల్డ్‌బోయినపల్లి చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. మక్కల నర్సింగ్‌రావు, ఉదయ్‌యాదవ్, హరినాథ్, ఖదీర్, రాజూగౌడ్, తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.
- **అల్లాపూర్:** డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ కూడలిలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.
- **కూకట్‌పల్లి:** కవితను అరెస్టు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు కేపీహెచ్‌బీకాలనీలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.